- 96 తర్వాత అత్యధిక సంఖ్యలో ఎంపీ అభ్యర్థులు
- బూత్‌ల వారీగా పోలైన ఓట్లు చెప్పలేం: ఈసీ
- ఐఐటీల్లో 36 శాతం మందికి నో ప్లేస్‌మెంట్స్
- ఢిల్లీ లోక్‌సభ బరిలో తెలంగాణ యువకుడు
- రూ.30-50 లక్షలకు నీట్ ప్రశ్నపత్రం!

..లోపలి పేజీల్లో

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శుక్రవారం FRIDAY 24.5.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 330 ‖ వెల (Price) రూ.6.50 | పాడ్యమి

శుక్రవారం, సూర్యోదయం: 5-42, సూర్యాస్తమయం: 6-44. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత ఋతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి రాత్రి 7-25 వరకు. నక్షత్రం: అనురాధ ఉదయం 10-09 వరకు, తదుపరి జ్యేష్ఠ. వర్జ్యం: పగలు 3-52 నుంచి సాయంత్రం 5-31 వరకు. రాహుకాలం: ఉదయం 10-35 నుంచి పగలు 12-13 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-18 నుంచి ఉదయం 9-10 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-39 నుంచి పగలు 1-31 వరకు. అమృతకాలం: రాత్రి 1-38 నుంచి రాత్రి 3-16 వరకు. అగ్ని కర్తరి సమాప్తం.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




5 నెలల్లో 70 మంది

## ఏసీబీ వలలో

వరుసగా పట్టుబడుతున్న అవినీతి అధికారులు

5 కేసులు ఆదాయానికి మించిన ఆస్తులవే

› 11



బంగాళాఖాతంలో

## రెమల్ తుఫాన్

ఆదివారం నాటికి బెంగాల్‌ను తాకొచ్చు.. ఐఎండీ హెచ్చరిక

రాష్ట్రంలో 2 రోజులు వానలు

› 8



ఏడుగురు నక్సల్స్

## ఎన్‌కౌంటర్

ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

గాయాలతో తప్పించుకున్న పలువురు మావోయిస్టులు

భారీగా ఆయుధాలు స్వాధీనం

బస్తర్‌లో ఇప్పటివరకు 112 మంది నక్సల్స్ మృతి

› 8

గ్రూప్-1 హాల్‌టికెట్లు

## నెలాఖరులో!

ప్రిలిమినరీ పరీక్ష వాయిదాకు అవకాశం లేదు: టీఎస్‌పీఎస్సీ

› 7



## హేమ.. డ్రామా బట్టబయలు

డ్రగ్స్ తీసుకున్నట్టు నిర్ధారణ


కృష్ణవేణి పేరుతో హాజరు

పార్టీకి నటి ఆషీరాయ్ కూడా..

బెంగళూరు కేసులో ట్విస్టులు

103 మందికి నార్కోటిక్ పరీక్ష

› 11



## సెన్సెక్స్ హై జంప్


మార్కెట్లకు ఆర్బీఐ కిక్కు

ఆల్‌టైమ్ గరిష్ఠానికి సూచీలు

1,197 పాయింట్లు ఎగిసి 75,418కి సెన్సెక్స్

370 పాయింట్లు ఎగబాకి 22,968 వద్ద నిఫ్టీ

› 14



- రాజకీయ పగ.. ఫ్యాక్షన్ పడగ



ఎన్నికల తర్వాత కూడా ప్రశాంతంగా ఉండే పాలమూరు పల్లెల్లో ఇదో కొత్త మార్పు. రాజకీయ సెగ.. పగలా మారుతున్నది. పడగ విప్పి కాటేస్తున్నది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న వరుస దాడులు, బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. పాలమూరు జిల్లాలో 5 నెలల్లో జరిగిన రెండు హత్యలు ప్రతీకార రాజకీయాలకు సాక్షీభూతంగా నిలుస్తున్నాయి.

వనపర్తి జిల్లా కొల్లాపూర్‌లో బీఆర్‌ఎస్ కార్యకర్త మల్లేశ్‌యాదవ్‌ను భూతగాదా ముసుగులో హతమార్చిన ఉదంతం మరువకముందే.. ఇప్పుడు మరో హత్య! అదే జిల్లా చిన్నంబావి మండలం లక్ష్మీపల్లిలో బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డిని గొడ్డళ్లతో నరికిచంపారు. పాలమూరులో ఫ్యాక్షన్‌ను తలపిస్తున్న అరాచకీయ రాజకీయానికి సంకేతాలివి.



హత్యకు నిరసనగా గురువారం చిన్నంబావి నుంచి లక్ష్మీపల్లికి కాలినడకన వెళ్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నాయకులు. ఇన్‌సెట్‌లో హత్యకు గురైన శ్రీధర్‌రెడ్డి

# పాలమూరులో మరో రాజకీయ హత్య

## ఆరుబయట నిద్రిస్తున్న బీఆర్‌ఎస్ నేతపై గొడ్డళ్లతో దాడి.. 5 నెలల్లో రెండో ఘటన

- తీవ్ర గాయాలతో శ్రీధర్‌రెడ్డి అక్కడికక్కడే మృతి
- అర్ధరాత్రి కరెంటు నిలిచిన సమయంలో హత్య
- వనపర్తి జిల్లా లక్ష్మీపల్లి గ్రామంలో ఘటన.. ఉద్రిక్తం
- మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డికి అనుచరుడు శ్రీధర్
- ఎన్నికల తర్వాత పాలమూరులో వరుస ఘటనలు
- రాజకీయ కక్షతో దాడులు.. అధికారపార్టీ వైపే వేలు
- హత్యపై బీఆర్‌ఎస్ ఆగ్రహం.. చిన్నంబావిలో ధర్నా
- కాలినడకన గ్రామానికి వెళ్లిన కేటీఆర్, నాయకులు

చిన్నంబావి, మే 23: బీఆర్‌ఎస్ నేత శ్రీధర్‌రెడ్డి దారుణ హత్యతో వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం ఉలిక్కిపడింది. మండలంలోని లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన రైతు శేఖర్‌రెడ్డి, యశోదమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు. బొడ్డు శ్రీధర్‌రెడ్డి (50) మొదటి సంతానం. మరో ఇద్దరు మహేశ్వర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి వారి కుటుంబాలతో కలిసి హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. ఉమ్మడి కుటుంబానికి 30 ఎకరాల పొలం ఉంది. శ్రీధర్‌రెడ్డి వివాహం చేసుకోలేదు. గ్రామంలోని తల్లిదండ్రులకు తోడుగా వ్యవసాయం చేస్తూనే బీఆర్‌ఎస్ పార్టీలో చేరి చురుకైన నేతగా పేరు తెచ్చుకున్నారు. కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ప్రధాన › 3వ పేజీలో

## మంత్రి జూపల్లిదే బాధ్యత

- మంత్రివర్గం నుంచి తక్షణమే బర్తరఫ్ చేయాలి.. శ్రీధర్‌రెడ్డిది రాజకీయ ప్రేరేపిత హత్య
- బీఆర్‌ఎస్ నేతలపై దాడులు జరుగుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు › 3
- కార్యకర్తల సహనాన్ని పరీక్షించొద్దు.. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వార్నింగ్
- సీఎంకు చిత్తశుద్ధి ఉంటే హత్యలపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలని డిమాండ్



## శాంతి మార్గం అనుసరణీయం

› 3

- అశాంతి, అసూయను అధిగమించాలి
- శాంతిని పరిరక్షించే బాధ్యత అందరిది
- బుద్ధుని సందేశం దేశానికి అవసరం
- బుద్ధపూర్ణిమ వేడుకల్లో సీఎం రేవంత్

- రోడ్ల దుస్థితిపై 'అమ్మ' ధర్మాగ్రహం



అడుగుకో అతుకు.. గజానికో గతుకు..! అయినా చాకచక్యంగా వాటిని తప్పించుకుంటూ రోడ్డుపై ఇద్దరు పిల్లలతో కలిసి వస్తున్న మహిళ.. ఓ పెద్దగుంతలో స్కూటీతో సహా పడిపోయింది. నీళ్లు నిండి ఉండటంతో లోతు తెల్వలేదు. పిల్లలిద్దరికీ గాయాలవడంతో తల్లి హృదయం తట్టుకోలేకపోయింది. హైదరాబాద్ రోడ్ల దుస్థితిపై నిహారిక ధర్మాగ్రహం ప్రకటించింది. బిడ్డల్ని గాయపర్చిన గుంతలోనే కూర్చుని.. ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వంపై గురువారం ఇలా నిరసన తెలిపింది. దిగివచ్చిన ప్రభుత్వం సాయంత్రానికల్లా బండ్లగూడ ఆనంద్‌నగర్ చౌరస్తాలో రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేసింది. › 7

# మందుల్లేవ్!

## నిధుల కోత.. ఔషధాల కొరత

- ప్రభుత్వ దవాఖానల్లో మందుల లేమి!
- రెండు నెలలుగా నిలిచిపోయిన సరఫరా
- పెండింగ్ బిల్లులు చెల్లించని ప్రభుత్వం
- ఈఎస్‌ఐ నిధులొచ్చినా చెల్లించని సర్కార్
- చివరి దశకు నిల్వలు.. రోగుల అవస్థలు
- పట్టించుకోని వైద్యారోగ్య శాఖ మంత్రి



రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానల్లో ఔషధాల కొరత వేధిస్తున్నది. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో పంపిణీదారులు మందుల సరఫరాను నిలిపివేసినట్టు చెప్తున్నారు. దీంతో మందులు సరైన మోతాదులో దొరకని పరిస్థితి నెలకొన్నదని వైద్యులు వాపోతున్నారు. ఇందులో సాధారణ ఔషధాల నుంచి విలువైన, ప్రాణాధార ఔషధాలు కూడా ఉన్నట్టు చెప్తున్నారు.

హైదరాబాద్, మే 23 (నమస్తే తెలంగాణ): సాధారణంగా వైద్యారోగ్య శాఖ టీఎస్ఎంఎస్ఐడీసీ ద్వారా డిస్ట్రిబ్యూటర్లు, సప్లయర్ల నుంచి ఔషధాలను కొనుగోలు చేస్తుంది. ఈఎస్‌ఐ దవాఖానలు, డిస్పెన్సరీలకు కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసి సరఫరా చేస్తుంది. గాంధీ, ఉస్మానియా, నిలోఫర్ వంటి ప్రధాన దవాఖానలు కొన్ని మందులను నేరుగా కొనుగోలు చేస్తుంటాయి. నిర్ణీత గడువుతో చెల్లింపులు చేస్తుంటాయి. టీఎస్ఎంఎస్ఐడీసీ, ఈఎస్‌ఐ, హైదరాబాద్‌లోని ప్రధాన దవాఖానల నుంచి తమకు సుమారు రూ.400 కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నదని 'ట్విన్ సిటీస్ హాస్పిటల్స్ సప్లయర్స్ అసోసియేషన్' సభ్యులే స్వయంగా తెలిపారు. పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో మందుల సరఫరా నిలిపివేసినట్టు చెప్పారు. ఈఎస్‌ఐ నుంచి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.280 కోట్ల నిధులు వచ్చాయని, వాటిని కూడా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు బ్యాంకుల నుంచి ఓవర్ డ్రాఫ్ట్ కూడా › 11వ పేజీలో



## క్వింటాలుపై రూ.216

# U- ట్యాక్స్

- ధాన్యం టెండర్లలో 800 కోట్ల కుంభకోణం
- కమిటీ, టెండర్లు అన్నీ ఒక్కరోజులోనే పూర్తి
- దీనిపై సిట్టింగ్ జడ్జితో విచారణకైనా నేను సిద్ధం
- దమ్ముంటే మంత్రి ఉత్తమ్ ముందుకు రావాలి
- బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సవాల్

హైదరాబాద్, మే 23 (నమస్తే తెలంగాణ): ధాన్యం కొనుగోళ్లలో భారీ కుంభకోణం జరిగిందని, క్వింటాలుకు రూ. 2,007తో టెండర్లలో పాల్గొంటే, దానికి 'యూ' ట్యాక్స్ కలిపి రూ.2223 కు పెంచారని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. మిల్లర్ల నుంచి క్వింటాలుకు అదనంగా రూ.216 డిమాండ్ చేయడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. గురువారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన ధాన్యం కొనుగోళ్లలో రూ.800 కోట్ల అవినీతి జరిగిందని పునరుద్ఘాటించారు. ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం జనవరి 25న టెండర్ల కోసం కమిటీ వేసిందని, అదే రోజు కమిటీ నిబంధనలను రూపొందించి, అదే రోజు గ్లోబల్ టెండర్లకు › 2వ పేజీలో



## విత్తనాలో.. రామచంద్రా!

పత్తి, జనుము, జీలుగ విత్తనాల కోసం పడిగాపులు › 2

- ఫర్టిలైజర్ షాపుల ఎదుట రైతుల క్యూ
- పాస్‌బుక్కులు, చెప్పుల లైన్ల దృశ్యాలతో పదేండ్ల కిందటి పరిస్థితులు పునరావృతం
- సీజన్ మొదలైనా సరఫరా కాని విత్తనాలు
- ప్రభుత్వ నిర్లక్ష్యంపై రైతుల మండిపాటు

- వడ్ల రైతుల కంటతడి



భూపాలపల్లి జిల్లా కమలాపూర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీఆర్‌ఎస్ నేతలతో కలిసి మాజీ మంత్రి హరీశ్ సందర్శించారు. ఈ సందర్భంగా మహిళారైతు మల్లికాంబ తన గోడు వెళ్లబోసుకున్నారు. '20 రోజులుగా ఈడనే ఉంటున్నం. అయినా కొంటలేరు. వడ్లు వానకు తడుస్తున్నయ్. ఎండకు ఎండుతున్నయ్' అంటూ కంటతడి పెట్టారు. › 10



సంగారెడ్డి మండలం కల్పకూరు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద గురువారం నాటి దృశ్యమిది. తడిసిన వడ్లను ఇప్పుడే కొనలేమని.. ఆరబెట్టినంక చూద్దామని అధికారులు చెప్పడంతో కన్నీటిపర్యంతమైన రైతు.

## సీతక్క పర్యటనలో పోలీసుల జులుం

కాన్వాయ్‌కి అడ్డుగా ఉన్నాయని మల్లూరులో ఆటోల అద్దాలను ధ్వంసం చేసిన పోలీసులు

విషయం తెలిసినా పట్టించుకోని మంత్రి › 3



మంత్రి కాన్వాయ్‌కి అడ్డుగా ఉన్నదన్న కారణంతో మల్లూరులో పోలీసులు జరిపిన దాడిలో ధ్వంసమైన ఓ ఆటో